నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

17వ వసంతంలోకి

నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట

శనివారం 08, జూన్ 2024 పేజీలు - 8


# గ్రూప్-1 పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి

నల్గొండ జిల్లా బ్యూరో

జూన్ 9న ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించనున్న గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షలకు అవసరమైన అన్ని ఏర్పాట్లను నల్గొండ జిల్లా యంత్రాంగం పూర్తి చేసింది. జిల్లాలో మొత్తం 47 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. 16899 మంది అభ్యర్థులు గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షలను రాయనున్నారు. పరీక్షలు రాసే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు తీసుకొన్నారు. పరీక్షలు నిర్వహించే రోజున అన్ని పరీక్ష కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ విధించనున్నారు. అభ్యర్థులు ఉదయం 10 గంటల లోపే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలి. 10 తర్వాత వ స్తే పరీక్ష కేంద్రంలోకి అనుమతించడం జరగదని అధికారులు స్పష్టం చేస్తున్నారు.

# విజయోత్సవ ర్యాలీలకు అనుమతి తప్పనిసరి

### జిల్లా ఎస్పీ చందనా దీప్తి

నల్గొండ జిల్లా బ్యూరో



ఉమ్మడి నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఎమ్మెల్సీ పట్టభద్రుల ఉప ఎన్నికల కౌంటింగ్ పూర్తయ్యేంతవరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట భద్రతా కొనసాగుతోంది అని జిల్లా ఎస్పీ చందనా దీప్తి తెలిపారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించి చట్ట విరుద్ధమైన చర్యలకు పాల్పడితే ఆర్‌పి ఆక్ట్ ప్రకారం చర్యలు తప్పవని అన్నారు. ఎలక్షన్ గైడ్‌లైన్స్ ప్రకారం కేసు అయిన వారు భవిష్యత్‌లో పోలింగ్ ఏజెంట్లుగా అనర్హులన్నారు. ప్రతి ఒక్కరు ఎలక్షన్ నిబంధనలకు కట్టుబడి కౌంటింగ్ ప్రక్రియ సజావుగా జరిగేందుకు సహకరించాలన్నారు.

# యువత క్రీడల పట్ల దృష్టి సారించాలి

### - ఎంపి చామల కిరణ్ కుమార్‌రెడ్డి



భువనగిరి మేజర్‌న్యూస్ఃయువల మొబైల్ ఫోన్లకు అలవాటు పడి పెడదారి పట్టకుంట క్రీడలపై దృష్టి సారించి మానసికంగా, శారీరకంగా దృఢత్వాన్ని పెంపోందించుకోవాలని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర త్రో బాల్ అసోసియోషన్ మరియు త్రో బాల్ షెఢరేషన్ ఆఫ్ ఇండియా ఆద్వర్యంలో హయత్‌నగర్ లోని వార్డ్ అండ్ డీడ్ పాఠశాల మైధానంలో జరుగుతున్నటు వంటి 47వ సీనియర్ నేషనల్ త్రో బాల్ చాంపియన్షిప్ టోర్నమెంట్‌కు ముఖ్య అతిధిగా భువనగిరి పార్లమెంట్ సభ్యులు పాల్గోన్నారు. రాజస్దాన్-కేరళ మహిళ జట్లు లీగ్ మ్యాచ్ నీ టాస్ వేసి ప్రారంబించినారు. అనంతరం ఎంపి మాటలాడుతు నేటి యుగంలో యువత చరవాణి మోజులో జీవితాలను చెడగోట్టుకుంటున్నారని, ఇలాంటి క్రీడల వలన వరిలో శారీరకంగా, దృడంగా, మానసికంగా దృడత్వాన్ని పెంపోందించుకోవచ్చునని తెల్పారు. పాఠశాలలో క్రీడలను ఒక పాఠ్యాంశంగా చేర్చాలని అన్నారు. చదువులకు విద్యార్దులు ఎంత ప్రాధాన్యత ఇస్తున్నారో ,క్రీడలకు కూడ ఇవ్వాలని కోరారు. రానున్న రోజులలో రాష్ట్రంలో క్రీడలను కూడ అబివృద్ది చేస్తామని తెల్పారు. తెలంగాణ రాష్ట్రంలో చాలా మంది క్రీడాకారులు నైపుణ్యం కల్గిన క్రీడాకారులు ఉన్నారని తెల్పారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో మాటలాడి ,చర్చించి క్రీడల అభివృద్ధికి కృషి చేస్తానని తెల్పారు. అనంతరం అసోసియోషన్ సభ్యులు ఎంపి చామల కిరణ్ కుమార్‌రెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమములో అసోసియోషన్ అధ్యక్షులు సత్యం శ్రీరంగం,ప్రదాన కార్యదర్శి కృష్ణారెడ్డి,తదితరులు పాల్గోన్నారు.

# రైతులకు విత్తనాలు, ఎరువులు ఏలాంటి ఇబ్బందులు లేకుండ అందించాలి

### - కలెక్టర్ హనుమంత్ కే.జండగే



భువనగిరి కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : వానాకాలం సాగుకు సమయం అసన్నమైనందును సంబందిత అధికారులు రైతులకు విత్తనాలు,ఎరువులు ఏలాంటి ఇబ్బందులు కల్గ కుండ సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జండగే ఆదేశించారు. ఈ సందర్భంగా శుక్రవారం జిల్లా వ్యవసాయ అధికారులతో వానాకాలంనకు సంబందించిన విత్తనాలు, ఎరువులు సరఫరాపై సమీక్షించారు. జిల్లాలో 3లక్షల 85వేల ఎకరాలలో వరి పంట,ఒక లక్షా 35వేల ఎకరాలలో పత్తి పంట,8500 ఎకరాలలో కంది సంట 22,350 ఎకరాలలో ఇతర పంటల సాగు అంచనా వున్నందున ,అందుకు సంబందించి పక్కా కార్యచరణతో విత్తనాలను అందించాలని,అలాగే జూలై,ఆగస్టు మాసాలలో ఎరువులు అవసరం ఎక్కువ ఉన్నందున రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలేత్తకుండ, ముందే కావలసిన ఎరువులను సమకూర్చుకోవాలని సూచించారు. ఎరువులకు సంబందించి 3449 మెట్రిక్ టన్నుల యూరియా,710 మెట్రిక్ టన్నుల డిపిఎ,2665 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్,251 మెట్రిక్ టన్నుల పోటాష్,120 మెట్రిక్ టన్నుల సూపర్ ఫాస్పెట్ అందుబాటులో ఉన్నాయని,క్షేత్రస్తాయిలో రైతులకు విత్తనాలు ,ఎరువులపై అవగాహన కల్పించాలని ,రైతులు పరిమిషన్ డిలర్ల వద్దనే కొనుగొలు చేయాలని ,అందుకు సంబందించిన రషీద్‌లను ఇవ్వాలని తెల్పారు. విత్తన డిలర్ల షాపులలో అధికారులు తనీఖీలు చేయాలని ఆదేశించారు.రైతులకు సహయకారిగా క్షేత్రస్తాయిలో సలహాలు,సూచనలు అందించాలని తెల్పినారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ,జిల్లా మార్కెఫెడ్ అధికారి జ్యోతి,వ్యవసాయ శాఖ ఎడిఎలు దేవ్‌సింగ్,వెంకటేశ్వర రావు,పద్మావతి తదితరులు పాల్గోన్నారు.

# గెలుపు దిశలో తీన్మార్ మల్లన్న

### మొదటి ప్రాధాన్యతలో తేలని ఫలితం...

### రెండవ ప్రాధాన్యత ఓట్లలో ముందున్న మల్లన్న

నల్గొండ జిల్లా బ్యూరో

వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల కౌంటింగ్ చివరి దశకు చేరింది. బుధవారం ప్రారంభమైన కౌంటింగ్ మొదటి ఫలితాలు గురువారం రాత్రి రాగా విజయం తేలకపోవడంతో శుక్రవారం రాత్రి వరకు రెండవ ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపుదిశలో ఉన్నారు. ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో 52 మంది అభ్యర్థులు పోటీ చేయగా 44 మంది అభ్యర్థుల ఎలిమినేషన్ జరిగింది. స్వతంత్ర్య అభ్యర్థి పాలకూరి అశోక్‌కు 29915 ఓట్లు రాగా ఆ ఓట్లను కూడా రెండవ ప్రాధాన్యతలో లెక్కించినప్పటికీ ఫలితం రాకపోవడంతో బిజెపి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డికి వచ్చిన 43712 ఓట్లు లెక్కిస్తున్నారు. అయితే గెలుపు కోటాకు 155095 ఓట్లు రావాల్సి ఉంది. కాంగ్రెస్ అభ్యర్థి గెలుపుకు మరో 31727 ఓట్లు వస్తే గెలుపును ప్రకటిస్తారు. రెండవ ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు ఫలితం రాత్రి 10 గంటల త ర్వాత వెలువడే అవకాశం ఉంది. ఏదేమైనప్పటికీ నువ్వానేనా అన్న రీతిలో బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డి పోటీ ఇచ్చినప్పటికీ చివరకు 44 మంది అభ్యర్థుల ఎలిమినేషన్ జరిగినప్పటికీ ఫలితం తేలలేదు. అర్ధరాత్రి వరకు తుది ఫలితం వెలువడనుంది.

సూర్య


# డప్పు సుధాకార్ ఇక లేరు



భువనగిరి మేజర్‌న్యూస్ఃసుధాకార్ అంటే డప్పు-డప్పు అంటే సుధాకార్, తెలంగాణ ఉద్యమములో తన వంతు పాత్ర పోషించిన డప్పు సుధాకార్ తెలంగాణ ముద్దు బిడ్డ డప్పు సుధాకార్‌ను తెలంగాణ సమాజం నుండి దూరం అయ్యిండు. మరో హణిముత్యం తెలంగాణ సమాజంను విడిచి పోయినది.తన డప్పుతో తెలంగాణ ఉద్యమము సమయంలో మోత్కూర్, తిరుమలగిరి, నాగారం, శౌలిగౌరారం, సూర్యపేట ప్రాంతాలలో తనదైన శైలిలో తెలంగాణ ఉద్యమాన్నికి ఊపునందించిన డప్పు సుధాకార్.నీ సేవలను మరువలేము అని యావత్ తెలంగాణ సమాజం నీ వెంటే ఉంటుందని పలువురు తమ ప్రగాఢ శ్రద్దాంజలీని ఘటించారు.

# బడిబాటలో భాగంగా జెడ్పి పాఠశాలను పరిశీలించిన ఎంపిపి



కొండమల్లేపల్లి మేజర్ న్యూస్ః బడిబాటలో భాగంగా శుక్రవారం రోజు కొండమల్లేపల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఎంపిపి దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి సందర్శించడం జరిగింది. పాఠశాలలో నూతనంగా సాంక్షన్ అయిన కిచెన్‌ను పరిశీలించారు. అదనపు గదుల కోసం నిర్మాణం అవుతున్న బిల్డింగ్‌ను పరిశీలించారు. టాయిలెట్స్ మంచినీరు సౌకర్యం కొరకు కవాల్సిన మరమ్మత్తులను పరిశీలించారు. ఈ సమస్యలన్నీ త్వరలో కంప్లీట్ చేస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చేరుపల్లి శ్రీనివాస్, కొర్ర లోక్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో అడ్మిషన్లు తీసుకొని మోసపోకూడదు

## ఎలాంటి పర్మిషన్ లేకుండా అడ్మిషన్లు తీసుకుంటున్న శ్రీ చైతన్య పాఠశాల

## వేముల నాగరాజు ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి



వలిగొండ మేజర్ న్యూస్ః మండల పరిధిలోని పులిగిల్ల గ్రామంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించగా ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి వేముల నాగరాజు పాల్గొని మాట్లాడుతూ ఎలాంటి పర్మిషన్లు లేకుండా వలిగొండ మండల కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాల అనే పేరుతో అడ్మిషన్లు మండల పరిధిలోని పలు గ్రామాలలో తిరుగుతూ మా పాఠశాలలో అడ్మిషన్లు తీసుకోవాలని విద్యార్థిని విద్యార్థి తల్లిదండ్రుల వద్దకు వెళ్లి ఆ పాఠశాలలో చేర్పించాలని కోరుతున్నారు. కానీ ఈ చైతన్య పాఠశాలకు ఎలాంటి అడ్మిషన్లు తీసుకొని మోసపోవద్దని అన్నారు. విద్యాధికారి దృష్టికి తీసుకుపోగా వారు స్పందించి ఈ పాఠశాలకు ఎలాంటి గుర్తింపు పర్మిషన్లు లేవు అడ్మిషన్లు వేసి తల్లిదండ్రులు మోసపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు వేముల జ్యోతిబాసు మండల అధ్యక్షులు ఎస్‌కె ఫర్దిన్ మైసోల్ల నరేందర్, వేములకొండ వంశీ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీగా తీన్మార్ మల్లన్న విజయం సాధించడం పట్ల హర్షం

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం



వలిగొండ మేజర్ న్యూస్ః ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తీన్మార్ మల్లన్న విజయం సాధించడం పట్ల తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ వలిగొండ మండల అధ్యక్షులు మారగోని శ్రీనివాస్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయాలలో తీన్మార్ మల్లన్న లాంటి వ్యక్తులు అవసరం కాబట్టి పట్టబద్రులు ఆయనకు అవకాశం ఇచ్చారన్నారు. మల్లన్న గెలుపు కోసం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మద్దతు పలికి గెలుపులో భాగస్వామ్యం అయినందుకు సంతోషిస్తున్నామని వారు అన్నారు. ఎమ్మెల్సీగా గెలుపొందిన తీన్మార్ మల్లన్నను త్వరలో కలుస్తామని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు తెలిపారు.

# ఆర్థిక ఇబ్బందులతో యువకుడి ఆత్మహత్య

*నల్గొండ జిల్లా బ్యూరో*



నల్గొండలోని బతుకమ్మ చెరువు బాట సమీపంలో రైలుకు ఎదురుకె వెళ్లి యువకుడి ఆత్మహత్య మృతుడు నల్గొండ మండలం చందనపల్లికి చెందిన కొరదల శివమణి (20)గా గుర్తించారు. ఆర్థిక ఇబ్బందులతో అగ్రికల్చర్ బిఎస్సీలో చేరేందుకు యువకుడి కుంగుబాటు అప్పుకొసం ప్రయత్నిస్తున్న తల్లిదండ్రులు, మనస్తాపానికి గురై తండ్రికి ఫోన్‌చేసి సూసైడ్ చేసుకున్న శివమణి.

# పీడిఎస్ బియ్యం పట్టివేత



మిర్యాలగూడ రూరల్ మేజర్ న్యూస్ : బాధలపురం గ్రామంలో తెల్లవారు జామున 6 గంటలకు పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీస్ వారికి నమ్మదగిన సమాచారంపైన బాధలాపురం గ్రామంలో బంటు కృష్ణ సన్నాఫ్ హుస్సేన్ అను వ్యక్తి అతని ఇంటి ముందు వరండాలో తెల్ల బస్తాలలో పీడిఎస్ బియ్యం మూటలు 15 శాల్తీలు కలిగి మొత్తం 7 క్వింటాల్ బియ్యంను అక్రమంగా కలిగి ఉన్నాడు. అట్టి వ్యక్తిని పట్టుకొని బియ్యం గురించి అడగగా తన సొంత అన్న వెంకటేశ్వర్లు సన్నాఫ్ హుస్సేన్ గ్రామంలో, పక్క గ్రామంలో నుండి తక్కువ ధరకు పిడిఎస్ బియ్యం కొనుక్కొని నా ఇంటి వద్ద దాచి పెట్టుకుంటూ వీటిని ఎక్కువ ధరకు అమ్ముకొనుటకు ఉంచినామని తెలిపాడు. సంచుల సమక్షంలో బియ్యం స్వాధినపరచుకొని ఇద్దరిపై కేసు నమోదు చేయడం జరిగింది.

# డిగ్రీలో సీటు రాలేదని విద్యార్థి ఆత్మహత్య



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : డిగ్రీలో సీటు రాలేదని విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని మేఘ్యతండా ఆవాసం రత్యాతండలో శుక్రవారం చోటుచేసుకుంది. ఎస్ఐ రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన భుక్య రాహుల్ (18) ఇంటర్ ద్వితీయ సంవత్సరం పూర్తి చేసుకొని డిగ్రీలో చేరేందుకు ప్రయత్నించగా సీటు రాలేదని మనస్తాపానికి గురై ఆదివారం తల్లితండ్రులు కరువు పనికి వెళ్లిన సమయంలో ఫ్యాన్‌కి ఉరేసుకొని మరణించాడు. మృతుని తండ్రి కృష్ణ కంప్లైంట్ మేర కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# హోటల్స్, రెస్టారెంట్లపై ఆకస్మిక తనిఖీ

*నల్గొండ జిల్లా బ్యూరో*

తనిఖీలో భాగంగా అపరిశుభ్రంగా ఉన్న వంట గదులను పరిశీలించి వారికి నోటీసులు అందజేశారు. స్టోర్ రూమ్‌లో 5000 రూపాయల విలువలగల ఎక్స్‌పైర్డ్ ప్రొడక్ట్స్‌ను తొలగించారు. అలాగే రంగులు కలిపిన ఆహార పథార్థాలను సాస్ బాటిల్లను పెరుగు అల్లము లాంటి పదార్థాలను అనుమానించి అనుమానిత ఆహార నమూనాలను సేకరించి పరీక్షల నిమిత్తం హైదరాబాదులో గల ల్యాకికి పంపించారు. రోపోర్ట్ కల్తీ అని తేలితే వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఫుడ్ ఇన్స్పెక్టర్ స్వాతి తెలిపారు. నిబంధనలకు విరుద్దంగా హోట ల్‌లలో అపరిశుభ్రత కలిగిన , కల్తీ ఆహారం విక్రయించి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడే వారిపై కఠిన చర్యలు ఉంటాయని తెలపారు. ఇకపై తరచుగా ఆకస్మిక దాడులు కొనసాగుతాయని విక్రయదారులు ముఖ్యంగా హోటల్స్ నడిపేవారు ప్రజలకు నాణ్యమైన కల్తీలేని ఆహారాన్ని అందించాలని లేనిచో వారిపై చట్టరీత్యా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఫుడ్ సెఫ్టీ సిబ్బంది పాల్గొన్నారు.

# మూఢత్వానికి పరాకాష్ట

నల్గొండ, మేజర్‌న్యూస్ : భారతీయ జనతా పార్టీకి చెందిన భోపాల్ ఎంపీ సాధ్వీ ప్రజ్ఞాసింగ్ ఠాకూర్ మళ్లీ రెచ్చిపోయారు. అజ్ఞానాన్ని, అశాస్త్రీయతను, మూఢనమ్మకాలను, అబద్ధాలనూ ప్రచారం చేయడంలో పేరు గాంచిన ప్రజ్ఞాసింగ్ ఇప్పుడు చేతబడులపై పడ్డారు. ఇటీవల మరణించిన తమ పార్టీనేతలు అరుణ్‌జైట్లీ, స్మృస్వరాజ్‌లు ప్రతిపక్షాలు చేసిన చేతబడుల కారణంగానే చనిపోయారని ఆమె శెలవిచ్చారు. సోమవారం భోపాల్‌లో జరిగిన జైట్లీ సంతాపసభలో ఆమె మాట్లాడుతూ "మీరు నమ్మండి.. నమ్మకపోండి.. నేను చెప్పింది నిజం.. జరిగిందదే.. ప్రతిపక్షాల చేతబడుల కారణంగానే జైట్లీ, స్మ్మలు మరణించారు' అని స్పష్టం చేశారు. తాను పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో ఉండగానే ఓ సాధువు "చెడుకాలం రాబోతున్నందున జాగ్రత్తగా ఉండాలని" హెచ్చరించారనీ, అయితే తాను ఆవిషయం మరచిపోయాననీ జైట్లీ, స్మ్మ మరణాల తరువాత స్వామీజీ చెప్పిన సంగతి తనకు గుర్తుకొచ్చిందనీ ప్రజ్ఞా చెప్పుకొచ్చారు. ఇలాంటి అసత్యాలను, మూఢనమ్మకాలను ప్రచారం చేయడం ప్రజ్ఞాకు కొత్తేమీ కాదు. తన ఎన్నికల ప్రచార సమయంలోనే ఆమె "మాలేగావ్ పేలుళ్ల కేసులో నన్ను అరెస్టు చేసిన ఏటీఎఫ్ చీఫ్ హేమంత్ కర్కరే నా శాపంతోనే మరణించారు" అన్నారు. ఆమె మాటలపై అప్పుడు దేశ వ్యాప్తంగా పెద్ద దుమారం రేగినా, ఆమె తీరు మాత్రం మారలేదు.. అయినా, ఇలా మూఢనమ్మకాలను ప్రచారం చేయడం, అందునా ఓ అత్యున్నత చట్టసభకు చెందిన ప్రజాప్రతినిధిగా ఈ ప్రచారం చేయడం రాజ్యాంగ వ్యతిరేకం, చట్టవిరుద్ధమని తెలిసినా బిజేపీ ఆమెపై ఎలాంటి చర్యా తీసుకోవడం లేదు. ప్రభుత్వం కూడా ఆమె నోటికి అడ్డుకట్ట వేయడం లేదు. పైపెచ్చు ప్రజ్ఞాసింగ్ సహచర ఎంపీ సాక్షి మహరాజ్ లాంటి వాళ్ళు ఆమెను బహిరంగంగా వెనకేసుకు వస్తున్నారు. ప్రోత్సహిస్తున్నారు. జేజేలు పలుకుతున్నారు.

ఈ మూఢత్వం కేవలం వ్యక్తులకు మాత్రమే పరిమితమైనది కాదు. వాస్తవానికి కమలనాథుల భావజాలమే అశాస్త్రీయతపై ఆధారపడినది. బీజేపీ ప్రచారం చేసే భావజాలంలో శాస్త్రీయత మచ్చుకైనా కనిపించదు. ఆ అశాస్త్రీయ భావజాలాన్ని మనస్ఫూర్తిగా నమ్ముతున్నారు కాబట్టే ప్రధాని మోడీ సైతం "మనకు ప్లాస్టిక్ సర్జరీ పురాణకాలంలోనే ఉంది. కాబట్టే గణేశుడికి ఏనుగు తలను అద్భుతంగా అతికించడం జరిగింది" అని పబ్లిక్‌గా ప్రవచించారు. ఒక ప్రజాస్వామ్య దేశపు ప్రధాని ఇంత అశాస్త్రీయతను ప్రచారం చేయడాన్ని చూసి ప్రపంచమే విస్తుపోయింది. అయినా బీజేపీ మోడీనే వెనకేసుకు వచ్చింది. ఆ బాటనే నడుస్తోంది. సాక్షాత్తూ దేశ ప్రధానే అలా మాట్లాడటం చూసి ప్రజ్ఞాసింగ్ లాంటి వారు మరింతగా రెచ్చిపోతున్నారు. పచ్చి అబద్ధాలను, మూఢనమ్మకాలను ప్రచారంలో పెడుతున్నారు.

మూఢత్వాన్ని నమ్మడం మూర్ఖత్వం. మూఢత్వాన్ని ప్రచారం చేయడం నేరం. నేరస్వభావులు మాత్రమే ఈ పని చేస్తారు. ప్రజలను మూఢత్వంలో ముంచి మత మనుగడ సాగించుకునేందుకు ఆరాటపడతారు.

## నీట్ విద్యార్థులకు సన్మానం



**మక్తల్ మేజర్ న్యూస్ :** మక్తల్ పట్టణంలోని అక్షర ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని జే. ప్రీతి కాత్యాయని డా,, శ్రీకాంత్ 603 /720 మొదటి ప్రయత్నం లోనే, యస్.యస్.సి బ్యాచ్ 2021-22 మరియు నవజ రాణి %ణ/శీ% అనంత్ రెడ్డి 539 /720 యస్.యస్.సి బ్యాచ్-2020- 2021 జాతీయస్థాయిలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే నీట్ 2024 ఫలితాలలో అద్భుతమైన ఫలితాలను సాధించడం సంతోషదాయకమనీ పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయ బృందం విద్యార్థుల్ని ఘనంగా సన్మానించారు. వీరిని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు వారి తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఉపాధ్యాయ బృందం కోరారు. ఈకార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అదుపుతప్పి కారు బోల్తా



**అమ్రాబాద్ మేజర్ న్యూస్ :** అచ్చంపేట పట్టణానికి చెందిన కౌసల్య షాపింగ్ మాల్ రమేష్ కుటుంబ సభ్యులతో కలిసి మద్దిమడుగు పోయి వస్తుండగా కుమ్మరోనిపల్లి కి అతి సమీపంలో గల బిర్జి లో బోల్తా పడి నాది అతివేగంతో వచ్చిన కారు ఆ బ్రిడ్జిలో పడిపోయింది ఇద్దరు ముగ్గురికి గాయాలయ్యాయి నట్లు సమాచారం వారిని అచ్చంపేట ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించినారు.

## మర్రిపల్లిలో నర్సరీని పరిశీలిస్తున్న ఎంపీడీవో ఇసాక్ హుస్సేన్



**చారకొండ: మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మర్రిపల్లితండాలో నర్సరీ, పంచాయతీ రికార్డులు, పాఠశాలను ఎంపీడీవో ఇసాక్ హుసేన్ పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడతూ హరితహారంలో భాగంగా గ్రామపంచాయతీలకు ఇచ్చిన టార్గెట్ ప్రకారం మొక్కలు నాటాలని అన్నారు. నర్సరీలో పిచ్చి మొక్కలను తొలగించి ఏపుగా పెగిన మొక్కల వేర్లు భూమిలోకి వెళ్లకుండా మొక్కలను గ్రీడింగ్, సిట్టింగ్ చేయాలని అన్నారు. వర్షకాలం కావడంతో గ్రామాల్లో సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రవి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పశువుల తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం..



**వెల్దండ :** బక్రీద్ పండుగ అనే పద్యంలో గ్రామీణ ప్రాంతాల నుండి పశు వులను కఠిన చర్యలు తీసుకుంటామని వెల్దండ హెడ్ కానిస్టేబుల్ శంకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం వెల్దండ మండలం కొట్ర గేట్ వద్ద చెక్ పోస్ట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భం గా శంకర్ రెడ్డి మాట్లాడుతూ. బక్రీద్ సందర్భంగా పశువులు తరలించకుండా వాహనాల తనిఖీ చేస్తున్నందున వాహనదారులు తనిఖీకి సహకరించాలన్నారు. తనిఖీ లలో సిబ్బంది కృష్ణ తదితరులు ఉన్నారు.

# రైతులకు నకిలి విత్తనాలు అమ్మితే చర్యలు

### - బివ్యవసాయశాఖ అధికారి చిన్న హుస్సేన్ యాదవ్



**చారకొండ:** మేజర్ న్యూస్(జూన్ 7) మండలంలో రైతులకు నకిలి విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకొంటామని మండల వ్యవసాయశాఖ అధికారి చిన్న హుస్సేన్ యాదవ్ అన్నారు. శు క్రవారం పర్టిలైజర్ డీలర్లకు సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి మండల వ్యవసాయశాఖ అధికారి చిన్నహసేన్ యాదవ్ హజ్రై మాట్లాడారు. ప్రతి విత్తన డీలర్ తమ వద్ద వున్న విత్తనాలు కంపెని వారిగా ఎంత స్టాక్ వున్నది. ఎంత అమ్మకాలు జరిగినవి, ఎంత నిలువ వున్నది వాటి వివరాలను ప్రతి రోజు మండల వ్యవసాయశాఖ అధికారికి తెలియ జేయాలని అన్నారు. ప్రతి రోజు స్టాక్ బోర్డును అప్డేట్ చేయాలని స్టాక్ రిజిస్టర్ లో వున్న వివరాలు స్టాక్ బోర్డుకు సరిపోవాలని అన్నారు. వ్యాలిడిటి వున్నవి మాత్రమే అమ్మాలని వ్యాలిడిటి ముగిసినవి అమ్మితే చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డీలర్ వద్ద స్టాక్ ఎక్కడి నుండి వచ్చినవి వాటి వివరాలతో పాటు ఇన్వాయిస్లు, కంపెనీ సోర్స్ సర్టిఫికేట్ తప్పని సరిగా వుండాలని డీలర్లకు సూచించారు. మిత్తనాలు ఎమ్మార్పీ ధరలకంటే ఎక్కువ ధరలకు అమ్మితే వారిపై చర్యలు తీసుకొంటామని అన్నారు. గ్రామాల్లో ఎవరైన ఇతర ప్రాంతాల నుండి వచ్చి విత్తనాలు అమ్మితే మండల వ్యవసాయశాఖ అధికారికి లేదా ఎస్ఐ గారికి సమాచారం అందిచాలని అన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య - ఎంపీడీవో ఆంజనేయులు

### - పాఠశాలకు ఏకరూప దుస్తులు పంపిణీ



**లింగాల, మేజర్ న్యూస్:** ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య ఉంటుందని పిల్లల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పిం చాలని ఎంపీడీవో ఆంజనేయులు అన్నారు. శుక్రవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా లింగాలలోని అభివృద్ధి వనరుల కేంద్రంలో జిలుగు పల్లి తండా, బాకారం, రాంపూర్, కేసీ తాండ, సూరాపూర్ ,ఎంసీ తాండ ,మానాజీపేట గ్రామాల పాఠశాలకు విద్యార్థులకు ఇవ్వడం కోసం ఏకరూప దుస్తులను ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల కోసం ప్రభుత్వం కృషి చేస్తూ కల్పిస్తున్న మౌలిక వసతులను విద్యార్థులు సద్వినియోగపరచుకోవాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యాబోధన మధ్యాహ్న భోజనం, ఏకరూప దుస్తుల పంపిణీ ,ఉచిత పుస్తకాలు ,నోట్ బుక్కులు, విద్యార్థులు చదువులు రాణించేందుకు ప్రభుత్వ చేయూత అందిస్తున్నదని అన్నారు. బడి బయట పిల్లలను బడిలో చేర్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పాఠశాలలకు ఈనెల 12 పాఠశాలల పునః ప్రారంభం నాటికి అన్ని పాఠశాలలకు ఏకరూప దుస్తులు అందజేయనున్నట్లు ఎంఈఓ చంద్రుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం బాలస్వామి, లింగాల ప్రాథమిక పాఠశాల హెచ్ఎం పర్వతాలు, మహిళా శక్తి కుట్టు కేంద్రం మహిళా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్రూం కాలనీ సమస్యలు పరిష్కరించాలి

### - జడ్పీ చైర్మన్ కు వినతి పత్రం అందజేసిన డబుల్ బెడ్రూం కాలనీవాసులు



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని చిట్యాల రోడ్డులో ఉన్న డబుల్ బెడ్రూం కాలనీలో మిషన్ భగీరథ మంచినీటి సమస్య పరిష్కారానికి, సెప్టిక్ ట్యాంక్ నిర్మాణానికి జిల్లా పరిషత్ నుండి నిధులు మంజూరు చేయాలని డబుల్ బెడ్రూం కాలనీవాసులు జడ్పీ చైర్మన్ ఆర్.లోక్ నాథ్ రెడ్డికి వినతి పత్రాన్ని అందించారు. శుక్రవారం జిల్లా పరిషత్ కార్యాలయానికి కాలనీవాసులు వెళ్లి చైర్మన్ దృష్టికి డబుల్ బెడ్రూం కాలనీలో నెలకొన్న సమస్యలను వివరించారు. కాలనీలో కొన్ని బ్లాకులకు మాత్రమే మిషన్ భగీరథ మంచినీటి సౌకర్యం ఉందని, మిగతా బ్లాక్ లకు మంచినీటి సౌకర్యం లేక ప్రజలు నిత్యం ఇబ్బందులు పడుతున్నారని, సిసి రోడ్లు, వీధిలైట్ల సమస్య ఉందని చెప్పారు. సెప్టిక్ ట్యాంక్ లేక బహిర్భూమికి పొలాల్లోకి వెళ్తున్నారని, రాత్రి సమయాల్లో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చైర్మన్ దృష్టికి తెచ్చారు. లబ్ధిదారులకు డబుల్ బెడ్రూం ఇండ్లు కేటాయించిన మంచినీటి సౌకర్యం, డ్రైనేజీ సమస్య ఉండడంతో లబ్ధిదారులు డబుల్ బెడ్రూం కాలనీకి రావడం లేదని, వనపర్తి పట్టణంలోనే అద్దెకు ఉంటూ ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. జడ్పీ నిధులు కేటాయించి మిషన్ భగీరథ పనులు, సెప్టిక్ ట్యాంక్ పనులు ప్రారంభించి కాలనీ సమస్యలు పరిష్కరించాలని జడ్పీ చైర్మన్ ను కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు సుధాకర్ రెడ్డి, మండ్ల రాజు, సాయిలీల, మునీరుద్దీన్, శ్రీనివాసులు, వినోద్, గౌడ్, రాజేశ్వరి, జమీల్ తదితరులు పాల్గొన్నారు.

## భారీగా బెల్లం పట్టివేత, ఇద్దరిపై కేసు నమోదు....



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** భారీగా సారా బెల్లం పట్టుబడిన సంఘటన కల్వకుర్తిలో శు క్రవారం చోటు చేసుకుంది. ఎక్సైజ్ సీఐ వెంకట్ రెడ్డి తెలిపిన వివరాలు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కుర్మిద్ద క్రాస్ రోడ్డులో కారులో అక్రమంగా బెల్లం తరలిస్తున్నట్లు సమాచారం మేరకు ఎక్సైజ్ పోలీసులు నిఘ ఉంచి పట్టుకున్నట్లు సిఐ వెంకట్ రెడ్డి తెలిపారు. పట్టుబడిన కారులో 12బ్యాగుల్లో 360 కిలోల బెల్లం, 40 కిలోల అలం, నాలుగు లీటర్ల నాటుసారా గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు ఆయన వెల్లడించారు. బెల్లం, అలం, కారు విలువ రూ. 3 లక్షలు ఉంటుందన్నారు. కొత్తపల్లి తండాకు చెందిన కాట్రావత్ రవి, వెంకటాపూర్ తండాకు చెందిన జగన్ నాయక్ల పై కేసు నమోదు చేసినట్లు సిఐ వెంకట్ రెడ్డి తెలిపారు. బెల్లాన్ని వెంకటాపూర్ తండాకు తరలిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. తనిఖీలో సిబ్బంది మహేష్, నార్య, రఘు, బిక్షపతి తదితరులు ఉన్నారు.

# ఏకరూప దుస్తులు అప్పగింత



**చారకొండ: మేజర్ న్యూస్ :** మండలంలోని ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు ప్రభుత్వం నుండి పంపిణీ చేయనున్న ఏకరూప దుస్తులను మండల మహిళా సమాఖ్య టైలర్ సభ్యులు అప్పగించిన క్లాత్ను కుట్టి శుక్రవారం మొత్తం 1169 యూనిఫాంలను మండల విద్యాధికారి శంకర్ నాయక్, ఎంపీడీవో ఇసాక్హుసేన్లకు అందజేయడం జరిగిందని ఏపీఎం బాలచందర్ తెలిపారు. ఈసందర్భంగా ఎంఈవో శంకర్ నాయక్ మాట్లాడుతూ ఒక జత యూనిఫామ్లు విద్యార్థులకు పంపినీ చేయడానికి సిద్ధంగా వున్నాయని అన్నారు. మిగత ఒక జత యూనిఫాం క్లాత్లను ప్రభుత్వం నుండి రాగానే మండల మహిళా సంఘాల టైలర్ సభ్యులకు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సీఆర్పి యాదయ్య గౌడ్, సీసీలు తదితరులు పాల్గొన్నారు.

## పిడుగు పడి ఆవు మృతి



**గండీడ్ మేజర్ న్యూస్:** శుక్రవారం కురిసిన భారీ వర్షానికి పిడుగు పడి ఆవు మృతి చెందిన ఘటన గండీడ్ గ్రామంలో జరిగింది.గండీడ్ గ్రామానికి వేపూరి చేన్నయ్య వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు అతనికి చెందిన ఆవు పిడుగుపాటుకు గురై మృతి చెందింది.ఆవు విలువ 60 వేల వరకు ఉంటుందని తమను ప్రభుత్వ ఆదుకోవాలని బాధిత రైతు కోరాడు.

# టాస్క్ శిక్షణతో ఉద్యోగ ఉపాధి అవకాశాలు

## అకడమిక్ అడ్వైజర్ పోతుగంటి నాగేశ్వరరావు



కోదాడ టౌన్, మేజర్‌న్యూస్ : టాస్క్ శిక్షణతో ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని అకడమిక్ అడ్వైజర్ పోతుగంటి నాగేశ్వరరావు, డైరెక్టర్ సీహెచ్ నాగార్జునరావు అన్నారు. కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో టాస్క్ శిక్షణ తరగతులను వారు ప్రారంభించి మాట్లాడారు. ప్రిన్సిపాల్ గాంధీ మాట్లాడుతూ పైథాన్, డిజాంగ్ ప్రత్యేక శిక్షణను సద్వినియోగం చేసుకోవాలన్నారు. టాస్క్ ట్రైనర్ రాకేష్, ఏఓ కృష్ణారావు, హెచ్ఓడీలు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# జనసేన నాయకుల సంబరాలు



కోదాడ, మేజర్ న్యూస్ : ఏపీ ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని జనసేన పార్టీ ఘన విజయం సాధించడంతో ఆ పార్టీ నాయకులు మేదర వెంకట్ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. కేక్ కట్ చేసి పంచిపెట్టారు. జనసేన పార్టీ పోటీచేసిన 21 స్థానాల్లో విజయం సాధించడం చారిత్రాత్మక విజయం అన్నారు. పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుడు డప్పు సుధాకర్ మృతి బాధాకరం

## శాసన సభ్యులు మందుల సామెల్

నాగారం మేజర్ న్యూస్ః నాగారం మండల కేంద్రానికి చెందిన చిప్పలపల్లి(డప్పు) సుధాకర్ తెలంగాణ ఉద్యమకారుడు గుండెపోటుతో ఆకస్మికంగా మరణించాడు. ఈ సందర్భంగా విషయం తెలుసుకున్న తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు శుక్రవారం వారి భౌతిక కాయానికి నివాళులర్పించి బాధిత కుటుంబ సభ్యులను పరమార్శించి తన ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని వ్యక్తం చేసి వారి కుటుంబానికి మనో ధైర్యం కలిగించి 10000 రూపాయాల ఆర్ధిక సహాయం అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సుధాకర్ ఇంటిపేరు చిప్పలపల్లి అయినప్పటికీ తను డప్పు కొట్టడంలో ప్రావీణ్యంతో ఇంటిపేరును కూడా డప్పు సుధాకర్‌గా మార్చు కున్నారని, తెలంగాణ ఉద్యమంలో ఒక కళాకారుడిగా సుధాకర్‌కృషి ఎనలేనిదని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు జిల్లా నాయకులు కొండం మల్లేష్ మండల పార్టీ అధ్యక్షుడు తొడుసు లింగయ్య కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకట భిక్షం, జాజుల వీరయ్య గ్రామశాఖ అధ్యక్షుడు దశరథ, పాల్వాయి పరశురాం, తదితర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు బట్టల పంపిణీ



కనగల్,మేజర్‌న్యూస్ః మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్ధులకు ఏక రూప దుస్తుల పంపిణి మండల సమైక్య ఆద్వర్యంలో శుక్రవారం ఎంఈవో రాములుకు అందజేసారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ నేడు 3017 యూనిఫామ్స్ లను తయారు చేసినట్లు వివరించారు. ఆయా పాఠశాలల ప్రధానోపాద్యాయులు విద్యార్ధులకు పాఠ్యపుస్తకాలు,దుస్తులు, అందజేయాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల చైర్మన్‌లతో కలిసి ఈ నెల 12న పంపిణీ చేయాలన్నారు.సకాలంలో దుస్తులను తయారుచేసిన మండల సమైక్యం వారిని అభినందించారు. కార్యక్రమంలో డిపిఎం రామలింగయ్య,ఏపీఎం హరి,మండల సమైక్య అద్యక్ష కార్యదర్శులు కొంపల్లి ధనలక్ష్మీ,రాయల స్వాతి,సీసీ విజయ,వసంత, నర్సింహ్మా, ప్రభాకర్,సిబ్బంది ధనలక్ష్మీ, లలిత,రఫీ తదితరులు పాల్గోన్నారు.

# సీతరాంచంద్ర ఆలయంలో ప్రత్యేక పూజలు



కనగల్,మేజర్‌న్యూస్ఃమండలంలోని బుడుమార్లపల్లి గ్రామంలో గల శ్రీ సీతరాంచంద్ర ఆలయంలో శుక్రవారం నవగ్రహ ద్వజస్థంభ ప్రత్యేక పూజలను వేద పండితుల ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పూజ కార్యక్రమాల్లో పాల్గోన్నారు.మధ్యహ్నం ఆలయ కమిటి సభ్యులు గ్రామస్తులకు అన్నవితరణ చేపట్టారు.ఆయా కార్యక్రమాల్లో గ్రామ పెద్దలు,ఆలయ కమిటీ సభ్యులు,తదితరులు పాల్గోన్నారు.

# మాదిగల కవాతును జయప్రదం చేయండి

## - దుబ్బ దానయ్య మాదిగ



భువనగిరి మేజర్‌న్యూస్ఃజూలై-7వ తేది ఎంఆర్‌పిఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జరుగు కవాతును జయప్రదం చేయాలని ఎంఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షులు దుబ్బ దానయ్య మాదిగ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పాల్గోని మాటలాడుతు ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక ఆధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు యాదాద్రిభువనగిరి జిల్లా కేంద్రంలో ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి, ఎంఎస్‌ఫ్ ఆద్వర్యంలో పెద్ద ఎత్తున్న కవాతును నిర్వహిస్తున్నామని,అందుకు మాదిగ సోదరులు లక్షలాదిగా తరలి వచ్చి ఈ కవాతును దిగ్విజయం చేయాలని కోరారు. ముందుగా యప్రతి గ్రామములో జిల్లా నాయకత్వం ఆద్వర్యంలో నూతన కమీటిలను ఏర్పాటు చేయాలని,గ్రామ గ్రామాన జెండ దిమ్మేలను నెలకోల్పాలని కోరారు. ఈ సమావేశంలో ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర సహయ కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ,ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులుదుబ్బ రామకృష్ణ,ఎంఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షులు కొల్లూరి హరీష్ మాదిగ,ఎంఆర్‌పిఎస్ జిల్లా ప్రదాన కార్యదర్శి నల్ల స్వామి మాదిగ, కుశంగల కుమార్ మాదిగ,అయి మండలాల కన్వీనర్లు ఆడెపు శ్రీనివాస్, పాముకుంట్ల బసవయ్య,వంకరి శ్రీకాంత్,కోళ్ల జహంగీర్ తదితరులు పాల్గోన్నారు.

# రైతులకు పలంట సహయం అందించాలి

## - కొండమడుగు నరసింహ




భువనగిరి మేజర్‌న్యూస్ఃవానాకాలం సందర్భంగా రైతులకు విత్తనాల కొరత తీర్చి పంట సహయం అందించాలని సిపిఎం రాష్ట్ర కమీటి సభ్యులు కొండమడుగు నరసింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ సందర్బంగా సుందరయ్య భవనంలో మండల కార్యవర్గ సభ్యులు కొండ ఆశోక్ ఆద్వక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో కొండమడుగు పాల్గోని మాటలాడుతు వానాకాలం రైతులు విత్తనాలు పెట్టే సీజన్ కావడంతో నేటికి రాష్ట్ర ప్రభుత్వం తినే వరి విత్తనాలను ఆందుబాటులోకి తీసుకు రాలేదని, రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని తెల్పారు.ప్రభుత్వం రైతులకు కావలసిన అన్ని రకాల విత్తనాలను అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. అందులో నకిలీ విత్తనాలు లేకుండ చూడాలని కోరారు.నకిలీ విత్తనాల మీద ప్రభుత్వం నిగ ఉంచాలని కోరారు.ఈ సమావేశంలో మండల కార్యదర్శి దయ్యాల నరసింహ, అంజయ్య,ఎదునూరి మల్లేశం,అన్నంపట్ల కృష్ణ, ఎల్లయ్య పాల్గోన్నారు.

# జిల్లా మహిళా సాధికారతపై మహిళలకు అవగాహన కార్యక్రమం



వలిగొండ మేజర్ న్యూస్ః రామన్నపేట ప్రాజెక్ట్‌లో వలిగొండ మండలంలో ప్రాథమిక ఆసుపత్రిలో శుక్రవారం ఆశాడే మీటింగ్‌లో పాల్గొనడం జరిగింది. జిల్లా మహిళా మరియు శిశు వికలాంగుల వయోవృద్ధుల శాఖలోని జిల్లా మహిళా సాధికారత కేంద్రం బృందం అంగన్వాడీ టీచర్లకు మహిళ ప్రాముఖ్యత మహిళలు అన్ని రంగాల్లో ఇంకా ముందు వుండాలి అని మహిళ సాధికారతపై లింగ సమానత్వం గూర్తి గృహ హింస చట్టం, బాల్య వివాహాలు పిసిపిఎస్‌డిటి చట్టం 2012, స్వీయ స్వాతంత్ర్యం, ఆర్థిక అభివృద్ధి ఆర్థిక స్వాతంత్ర్యం, సుకన్య సమృద్ధి యోజన ఖాతా గురించి అత్యవసర సమయంలో అవసరం అయ్యే హెల్ప్‌లైన్ నంబర్‌లు 181,1098 గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత బృందం జిల్లా మిషన్ కో-ఆర్డినేటర్ హర్ష, జెండర్ స్పెషలిస్ట్ భార్గవి, నికిత, స్పెషలిస్ట్ మనీషా, వలిగొండ సూపర్‌వైజర్ ధనమ్మ, వైద్య అధికారులు, ఏఎన్‌ఎంలు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# “సేవా హెల్పింగ్ హ్యాండ్స్” ఫౌండేషన్ ఆద్వర్యంలో అన్నదానం

**– శివకుమార్**



భువనగిరి మేజర్‌న్యూస్ఃవెంకట్,కిన్నెర సహకారంతో వారి అబ్బాయి పేరు మీద శుక్రవారం సేవా హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్ వ్యవస్ధాపక అధ్యక్షులు బుషపాక శివకుమార్ ఆద్వర్యంలో సాధన మానసిక వికలాంగుల ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమమును అందించారు.ఈ కార్యక్రమములో ఫౌండేషన్ సభ్యులు సంపత్తి,వరలక్ష్మీ,శ్రీవాని తదితరులు పాల్గోన్నారు.

# మిషన్ భగీరథ మొబైల్ యాప్ పై అవగాహన



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : మండలంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్‌లో మిషన్ భగీరథ మొబైల్ యాప్ పై అవగాహన సదస్సును నియోజకవర్గ స్థాయిలోని అందరూ పంచాయతీ కార్యదర్శులకు, మల్టీ పర్పస్ వర్కర్లకు, అంగన్ వాడిలకు నిర్వహించటం జరిగింది. ఈ సమావేశంలో పెన్ పహాడ్ ఎంపిడిఓ, తుంగతుర్తి ఎంపిడిఓలు మొబైల్ యాప్ పై అవగాహన కల్పించారు. నియోజకవర్గంలోని ఎంపిడివోలు, శేషు కుమార్, పంచాయతీ ఆపరేటర్లు పాల్గొన్నారు.

# ప్రైవేట్ జూనియర్ కళాశాలల ఫీజుల దోపిడిపై చర్యలు తీసుకోవాలి

**పీడిఎస్‌యు**

## డి.ఇ.ఓ.కు వినతిపత్రం




నల్గొండ అర్బన్ మేజర్ న్యూస్ః నల్లగొండ జిల్లాలో ముఖ్యంగా నల్లగొండ పట్టణ కేంద్రంలో ప్రైవేట్ కళాశాలల ఫీజుల దోపిడి విచ్చలవిడిగా పెరిగింది. దీనిపై వెంటనే విచారణ జరిపించాలని, అధికంగా ఫీజులు వసూలు చేస్తున్న కళాశాలలపై చర్యలు తీసుకొని గుర్తింపు రద్దు చేయాలని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి దస్రూ నాయక్‌కి పిడిఎస్‌యు–విజెఎస్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యు రాష్ట్ర బాద్యులు ఇందూరు సాగర్, విజెఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దీరావత్ వీరనాయక్‌లు పాల్గొని మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో పట్టణంలో ఇంటర్ కథాశాలల ఫీజుల దోపిడికి అడ్డు, అదుపు లేకుండా పోయిందని, ఫీజులను నియంత్రించడంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారులు విఫలమయ్యారన్నారు. పట్టణంలోని ప్రైవేట్ జూనియర్ కళాశాలలు కార్పోరేట్ స్థాయిలో ఫీజుల దోపిడికి తెరలేపారని మండిపడ్డారు. అడ్మిషన్ పేరుతో వెయ్యి రూపాయల నుండి మూడు వేల వరకు, టీసీ పేరుతో వెయ్యి డొనేషన్, హాస్టల్ ఫీజులు లక్ష నుండి లక్ష యాభై వేల వరకు వసూలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా, అద్దె భవనాల్లో నిర్వహిస్తూ, ఒక్క పర్మిషన్‌తో రెండు, మూడు అద్దె భవనాల్లో తరగతులు నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి పోలె పవన్, జిల్లా నాయకులు బోల్క పవన్, శివ తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 26, 27న నల్గొండలో కెవిపిఎస్ జిల్లా శిక్షణ తరగతులు జయప్రదం చేయండి

**బొల్లు రవీందర్ కుమార్**




నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : సామాజిక ఉద్యమాలు, దళితుల సంక్షేమం కొరకు దళితులపై జరుగుతున్న దాడులు దౌర్జన్యాలకు వ్యతిరేకంగా నికరమైన పోరాటాలు నిర్వహిస్తున్న కెవిపిఎస్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి శిక్షణ తరగతులు ఈనెల 26, 27 న నల్లగొండలో నిర్వహిస్తున్నట్లు కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున తెలిపారు. దొడ్డి కొమరయ్య భవనంలో కెవిపిఎస్ నల్లగొండ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పాలడుగు నాగార్జున మాట్లాడుతూ జిల్లాస్థాయిలో సంక్షేమ హాస్టల్స్ సమస్యలపై సమగ్ర సర్వే నిర్వహిస్తామని తెలిపారు. సంక్షేమ హాస్టల్లో సమస్యలకు నిలయంగా మారాయని తెలిపారు. బిఎఎస్ స్కీం కింద సీట్ల కేటాయింపు పారదర్శకంగా జరగాలని వసతులు లేని శ్రీ చైతన్య స్కూల్లో అడ్మిషన్లు నిలిపివేయాలని తెలిపారు. ప్రైవేటు బిల్డింగుల్లో హాస్టల్లో నిర్వహణ అస్తవ్యస్తంగా ఉందని తెలిపారు. దళిత కాలనీలో సమస్యలను వెలికి తీసి కంటిన్యూగా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. దళితులకు రావలసిన సబ్సిడీ ఫండ్స్ విడుదల చేయకపోవడం అన్యాయమన్నారు. ఎస్సీ ఎస్టీ అత్యాచార బాధితులకు ఇవ్వాల్సిన నిధులను కూడా విడుదల చేయకపోవడం పాలకులుకున్న చిత్తశుద్ధి ఏమిటో తెలియజేస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కమిటీ అధ్యక్షుడు కొండేటి శ్రీను జిల్లా ఆఫీసు బేరర్స్ బొట్టు శివకుమార్, కోడి రెక్క మల్లన్న, పెరిక విజయ్ కుమార్, బొల్లు రవీందర్, ఉంటే పాక కృష్ణ, కోడి రెక్క రాధిక, పెరికే విజయకుమార్, జిల్లా కమిటీ సభ్యులు బొడ్డు బాబురావు, దంతాల నాగార్జున, పెరికే మల్లయ్య, దేవయ్య, అచ్చాలు, పెరికే మల్లయ్య, శివలింగం పాల్గొన్నారు.

# బడిబాట కార్యక్రమం

**ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య**




యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : మండల వ్యాప్తంగా బడిబాట కార్యక్రమం రెండవ రోజు శుక్రవారం కొనసాగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ర్యాలీ నిర్వహించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందన్నారు. ప్రభుత్వ బడుల్లో చేర్పించండి మౌలిక సదుపాయాలు, ఆహ్లాదకరమైన వాతావరణం కలిగిన పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించాలని ఉపాధ్యాయులు పిలుపునిచ్చారు.

**మునుగోడు :** జిల్లాలోనే మునుగోడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆదర్శవంతంగా ఉండాలన్నదే లక్ష్యం అని ప్రధానోపాధ్యాయులు సుంకరి బిక్షం గౌడ్ అన్నారు.శుక్రవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా మునుగోడులో తన తోటి ఉపాధ్యాయులతో కలసి బడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరంలో సుమారు 300 మంది విద్యార్థులు చేర్పించాలన్న లక్ష్యంతో ముందుకు వెళ్తున్నాం ఆని అన్నారు.అనంతరం బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థుల తల్లిదండ్రులు నల్లగొండ జిల్లాలోనే మంచి మోడల్ స్కూల్‌గా ప్రధానోపాధ్యాయులు సుంకరి బిక్షం గౌడ్ ఆధ్వర్యంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వెలుగొందుతున్నది అని హర్షం వ్యక్తం చేశారు.ప్రతి ఒక్కరూ బడి బాట కార్యక్రమంలో భాగంగా బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలని పిలుపు నిచ్చారు.





బడిబాట కార్యక్రమం గురుంచి విద్యార్థిని విద్యార్థుల తల్లి తండ్రులకు అవగాహన కల్పించగా ఈసారి మీ పాఠశాలలోనే చేర్పించాలని నిర్ణయం తీసుకున్నామని హామీ ఇచ్చారన్నారు.అందుకు గాను చాలా సంతోషంగా ఉంది అన్నారు.విద్యార్థుల తల్లి తండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయమని, విద్యా సంవత్సరం నుండి పాఠశాలలో ఫిల్టర్ వాటర్ తో సహా ప్రభుత్వం కల్పిస్తున్న ఉన్నతమైన ప్రతి వసతినీ కల్పిస్తామన్నారు.4,5 తరగతుల నుండే అవసరమైన కంప్యూటర్ విద్యను విద్యార్థిని విద్యార్థులకు అందిస్తాం అని యావత్ పాఠశాల బృందం విద్యార్థుల తల్లి తండ్రులకు హామీ ఇవ్వడం జరిగింది అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల బృందం మరియు పాఠశాల ఛైర్మెన్ శాహదా మునుగోడు సంఘ బంధం సభ్యురాలు సౌందర్య, సుజాత, అహల్య, కరుణశ్రీ, తులసి, శ్రీనివాస్ విద్యార్థుల తల్లి తండ్రులు పాల్గొన్నారు.

# ఎంపీ కిరణ్ కుమార్‌రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



మోత్కూర్ మేజర్ న్యూస్ః పెద్ద అంబర్ పేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నూతనంగా గెలుపొందిన భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డిని మోత్కూర్ కాంగ్రెస్ నాయకులు శుక్రవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకుడు పైళ్ల సోమరెడ్డి, మండల అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ, నాయకులు అగమాటి రాంరెడ్డి, గోరుపల్లి సంతోష్ రెడ్డి, పైళ్ల నర్సిరెడ్డి, కారుపోతుల వెంకట్‌గౌడ్, పురుగుల నర్సింహ్మా, తండ సత్తయ్య, కారుపోతుల శ్రీనివాస్, సమీర్, గనగాని అనిల్, తీగల న ర్సింహ్మారెడ్డి, గడ్డం లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇంచార్జీ సరిత మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్.



**గద్వాల మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మృతుని కుటుంబ సభ్యులను పరామర్శకు వెళ్ళిన జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జి సరిత. స్థానిక మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్ తో కలిసి ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. అక్కడ వైద్య సిబ్బంది రిజిస్టర్ పట్టికను పరిశీలించి,రోగుల వివరాలను ఆసుపత్రి సుపర్ డెంట్ నవీన్ క్రాంతి ని సరిత అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి వస్తే డాక్టర్లు, సిబ్బంది పట్టించుకుంటున్నారా అంటూ గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే రోగులను,గర్భిణి స్త్రీలను జెడ్పి చైర్ పర్సన్ సరిత ఆప్యాయంగా మాట్లాడుతూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వార్డ్ లలో అడ్మిషన్ ఉన్న రోగులకు చికిత్స అందించడంలో వైద్య సిబ్బంది ఎలా స్పందిస్తూన్నారో,సమయానికి వైద్య సేవలు అందిస్తున్నార రోగులను అడిగి తెలుసుకుని, వైద్య సిబ్బంది సమయం పాలన పాటిస్తూ,రోగులకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని సిబ్బందికి హెచ్చరించారు. అలాగే ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి సంబంధించిన పూర్తి వివరాలు,సిబ్బందికి సంబంధించిన కాంట్రాక్టు ఏజెన్సీల వివరాలు అందజేయాలని జెడ్పి చైర్ పర్సన్ సరిత సూపరిడెంట్ నవీన్ క్రాంతి కి తెలిపారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు టిపిసిసి సభ్యులు గంజిపేట్ శంకర్,మధుసూదన్ బాబు,కౌన్సిలర్ నరహరి గౌడ్,ఎల్లప్ప,మహ్మద్ ఇసాక్, డిటిడిసి నర్సింహులు, నాగేంద్ర యాదవ్, జమ్మిచేడు సురేష్,కొటేష్, ఆనంద్,కొత్త గణేష్,దినేష్, బి.ఆర్.ఇమ్మనేయిల్, సి.వై.అనిల్,కురవ శ్రీనివాసులు,కుమ్మరి నారాయణ, తిమ్మయ్య, జమ్మిచేడు రాము, రవి ఉన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కాలేజీ అడ్మిషన్ ప్రక్రియను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి ఏబీవీపీ నగర కార్యదర్శి వంశీ




**మక్తల్ మేజర్ న్యూస్ :** మక్తల్ నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు 2024-25 విద్యాసంవత్సరానికై ఆన్లైన్ అడ్మిషన్ ప్రక్రియ ప్రారంభమైందని జూన్ 14వ తేదీ వరకు ఈ ప్రక్రియ ఉంటుందని మక్తల్ పట్టణ వివిధ గ్రామాల మండలాల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏబీవీపీ నగర కార్యదర్శి వంశీ అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల కోసం ఎన్నో ఏళ్ళుగా సుదీర్ఘ పోరాటం చేసిన తరువాత వచ్చిన ఈ సువర్ణావకాశాన్ని ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని కళాశాల నిర్వహణకు సంబంధించిన అన్ని రకాల ఏర్పాట్లను వెంటనే పూర్తి చేసేలా చూడాలని సూచించామని ప్రభుత్వ డిగ్రీ కళాశాల సంబంధిత అధికారులు కూడా సానుకూలంగా స్పందించినట్లు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నగర్ ఉపాధ్యక్షుడు నిఖిల్,సంయుక్త కార్యదర్శి వినయ్, శరణ్,రాజు పాల్గొన్నారు.

## మూగజీవాలను అక్రమంగా రవాణా చేసే వారిపై కఠిన చర్యలు - జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి



**వనపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** ఎవరైనా అనుమతులు లేకుండా పశువులను అక్రమంగా రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... బక్రీద్ పండుగ సందర్భంగా అక్రమంగా పశువులను రవాణా చేసే అవకాశం ఉన్నందున, పోలీసులు, పశుసంవర్ధక శాఖ అధికారుల సమన్వయంతో జిల్లాలో మూడు చెక్ పోస్ట్ ల ను నిర్వహించి ఎలాంటి అక్రమ తరలింపునకు పాల్పడకుండా ముందస్తుగా పకడ్బందీ చర్యలు చేపడుతున్నట్లు ఆమె తెలిపారు. బక్రీద్ పండుగను శాంతి పూర్వకంగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి జిల్లా పోలీసు యంత్రాంగం గట్టి ప్రణాళికలతో కార్యచరణ సిద్ధం చేస్తున్నట్లు ఆమె తెలిపారు. జిల్లాలో గోపాల్పేట మండలంలోని బుద్దారం గండి దగ్గర, పెద్దమందడి మండలం నేషనల్ హైవే మోజర్ల దగ్గర, పెబ్బేరు బైపాస్ దగ్గర చెక్ పోస్టులు ఏర్పాటు చేసి నిరంతరం వాహనాల తనిఖీలు చేపడుతున్నట్లు ఆమె వెల్లడించారు. జిల్లాలోని ప్రధాన పశువుల సంతలో పశువుల రవాణాకు కావాల్సిన అనుమతి పత్రాలు తనిఖీలు నిర్వహించి, అనుమతులు లేని వాటిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని ఆమె అన్నారు. పశువులను ఒకచోట నుండి మరొక చోటికి తరలించడానికి పశువైద్యాధికారి ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా వెంట ఉండాలన్నారు. పశువుల సంతలో కొనుగోలు చేసిన పశువులను తీసుకొని వస్తున్నట్లయితే వాటిని అమ్మినా వారి వివరాలు, సంబంధిత పశువైద్యాధికారి ధ్రువీకరించిన ఆరోగ్య, రవాణాకు అనుమతి పత్రాలను తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. రవాణా చేస్తున్న సమయంలో పశువులకు ఎలాంటి హాని తలపెట్టిన, హింసించిన చట్టప్రకారం తరలిస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకునే అధికారం పోలీసులకు, పశుసంవర్ధక శాఖ అధికారులకు ఉంటుందన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా ప్రజలు చట్టపరమైన నిబంధనలు పాటిస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పోలీసులకు సహకరించాలని సూచించారు. పండగలు పూర్తయ్యే వరకు అదనంగా పెట్రోలింగ్ వాహనాలతో జిల్లా అంతటా నిఘా పెట్టినట్లు తెలిపారు. జిల్లా ప్రజలకు శాంతి పూర్వకమైన వాతావరణం కల్పించేందుకు జిల్లా పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారన్నారు. శాంతిభద్రతల సమస్యలు లేని జిల్లాగా గుర్తింపు పొందడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతతో జిల్లా అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఎవరైనా అనుమతులు లేకుండా పశువులను అక్రమంగా రవాణా చేస్తున్నట్లు దృష్టికి వస్తే సంబంధిత పోలీసులకు, 100, లేదా కంట్రోల్ రూమ్ 63039 23200 కు సమాచారం అందించాలని ఆమె అన్నారు.

## గాదిర్యాల్ లో శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయ హుండీ లెక్కింపు





**మహమ్మదాబాద్ మేజర్ న్యూస్ :** మహమ్మదాబాద్ మండల పరిధిలోని గాదిర్యాల్ లో గత మూడు రోజులుగా జరిగిన హనుమాన్ జయంతి ఉత్సవాలను రథోత్సవ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసినందుకుగాను సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ గ్రామ ప్రజా ప్రతినిధుల సమక్షంలో కంకణం కట్టుకొని ఉత్సవాల్లో పనిచేసిన కార్యకర్తలను ఘనంగా సన్మానించారు. సందర్భంగా ఆలయం హుండీని లెక్కించగా 2 లక్షల 16 వేలు నగదు వచ్చినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటరామ్ రెడ్డి. ఉప సర్పంచ్ రామకృష్ణ. ఎంపిటిసి కోట్ల రాములమ్మ. గోపాల్ టీచర్. హనుమయ్య టీచర్. అంజనా చారి. సి బాలరాజ్. లక్ష్మీ కాంత్ రెడ్డి. చౌదరి నారాయణ. పుట్టి శంకరయ్య. శీలం హనుమయ్య. కోమటి నారాయణ. కోమటి సురేష్.%ఎష్ట్ర% శ్రీనివాసులు. కటికే చందర్.గుండల కృష్ణయ్య. కోమటి కృష్ణయ్య. డి కృష్ణయ్య. కె శ్రీనివాసులు. బుగ్గయ్య. మేస్త్రి హనుమయ్య.%జు%. అంజిలయ్య. గ్రామ పెద్దలు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఐజా మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా ప్రభాకర్



**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లాలోని ఐజ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా వేణి సోంపురం గ్రామానికి చెందిన యం ప్రభాకర్ కు అలంపూర్ మాజీ శాసనసభ్యులు సెక్రెటరీ ఎస్ ఏ సంపత్ కుమార్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత శాసనసభ మరియు పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టికి చేసిన విస్తుత సేవలకు గుర్తింపుగా యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్ష పదవి వచ్చిందని తెలియజేశారు. పార్టీకి ఇప్పటి వరకు చేసిన సేవలకు ఇది మంచి గుర్తింపు అని రాబోయే కాలంలో యువతను కాంగ్రెస్ పార్టీ తరపున పని చేసేలా నా శాయశక్తులా కృషి చేయాలని అన్నారు అనంతరం ప్రభాకర్ మాట్లాడుతూ నాకు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్ష పదవి ఇచ్చినందుకు గాను మాజీ శాసనసభ్యులు సంపత్ కుమార్, రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షులు షేక్షవలి, జిల్లా యన్ ఎస్ యూ ఐ నాయకులు దీపక్ మరియు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. నాపై నమ్మకం వచ్చి ఇంత పెద్ద బాధ్యతను అప్పగించినందుకు నా శాయశక్తుల పార్టీ కోసమే కృషి చేస్తానని అన్నారు అనంతరం యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ప్రభాకర్ ను యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్తీక్, సంపత్ కుమార్, రాజు మరియు నవీన్ లు సన్మానించడం జరిగింది.

## విట్లాపూర్ లో పిడుగు పడి ఇద్దరు మృతి





**దామరగిద్ధ మేజర్ న్యూస్ :** విఠలాపూర్ గ్రామంలో మధ్యాహ్నం మూడు గంటల ప్రాంతంలో భారీ వర్షానికి పిడుగుపాటుకు ఇద్దరు వేరు వేరు కుటుంబాల్లో మృతి చెందిన సంఘట చోటుచేసుకుంది గ్రామస్తుల కథనం ప్రకారం బోరబండ ఆశన్న (58 )బోరబండ కౌసల్య (54 )వీరు ఆశన్న పొలంలో పత్తి విత్తనాలు నాటేందుకెళ్ళి వర్షం రావడం తో చెట్టు కింద కూర్చున్న సమయంలో పిడుగు పడి ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది స్వల్ప గాయాలతో మృతుడు బోరబండ ఆశన్న భార్య సైదలమ్మ కు ఎడమ చేతు కాలడం ఆశన్న మనుమరాలు శ్రావణి 9 సంవత్సరాలు చేతులు కాలి కలడం జరిగింది వీరి మరణాలతో ఇరు కుటుంబాలు విషాదఛాయలు అలుముకున్నాయి.

## పాఠశాల మౌలిక వసతులపై నివేదిక తయారు చేయండి..



**వెల్దండ మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు తగు నివేదిక తయారు చేయాలని ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి . ఎంఈఓ శంకర్ నాయక్ అన్నారు. శుక్రవారం వెల్దండ మండలం పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం పై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాల పాఠశాలల హెచ్ఎంలచే సమావేశం నిర్వహించారు. ఇప్పటికే ప్రభుత్వం ద్వారా పాఠశాల అకౌంట్లో రూ. 25 వేల జమ చేయడం జరిగిందన్నారు. కొన్ని పాఠశాలలో అవసరమైన ఇప్పటికే జరిగాయన్నారు. పాఠశాలలో అవసరమైన మరిన్ని వసతుల కల్పనకు నివేదిక రూపొందించి త్వరగా అందజేయాలని ఈ సందర్భంగా వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్ఎంలు ,ఉపాధ్యాయులు, పాఠశాలల చైర్మన్ లు పాల్గొన్నారు.

# నెక్సస్ హైదరాబాద్ మాల్‌లో లెగో ప్లేగ్రౌండ్

## జూన్ 7 నుంచి 16వ తేదీ వరకు - 5 నుంచి 14 ఏళ్ల పిల్లలకు అవకాశం



హైదరాబాద్, మేజర్ న్యూస్: ఈ వేసవిలో పిల్లలలో సృాఏజనాత్మకతను వెలికి తీయడమే లక్ష్యంగా నెక్సస్ హైదరాబాద్ మాల్లో లెగో ప్లేగ్రౌండ్ ఏర్పాటు చేశారు. ఈ ప్లే గ్రౌండ్ జూన్ 7 నుంచి 16వ తేదీ వరకు ఉంటుంది. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి రాత్ర తొమ్మిది గంటల వరకు తెరిచి ఉంటుంది. 5 నుంచి 14 ఏళ్ల పిల్లలందరికీ ఈ ప్లేగ్రౌండ్లోకి అవ కాశం ఉంది. హైదరాబాద్ మాల్లో ఆడేందుకు, సమయాన్ని వెచ్చించేందుకు వేసవి సెలవులు ఉత్తమ సమయం. ఆట అనేది కేవలం విశ్రాంతి కోసం మాత్రమే కాదు. ఇది ఒక సూపర్ పవర్. పిల్లలలో ఉత్సుకతను పెంచుతుంది. జీవితకాల అభ్యాస అనుభ వాలను అందిస్తుంది. లెగో బ్రిక్స్ పిల్లలలో సృాఏజనాత్మకతను పెంచుతుంది. పిల్లలు ఔత్సాహిక వ్యోమగామి అయినా, సూపర్ హీరో అభిమాని అయినా, వర్ధమాన శాస్త్రవేత్త అయినా, హ్యారీ పోటర్ ప్రేమికుడు అయినా ఈ ప్లే గ్రౌండ్ ప్యాషన్ జోన్లు ప్రతి ఒక్కరికీ ఏదో ఒక దాన్ని అందిస్తుంది. సైన్స్, టెక్నాలజీ ఔత్సాహికులు లెగో స్టెమ్ ల్యాబ్ని అన్వేషించవచ్చు. నెక్సస్ హైదరాబాద్ మాల్లోని ఈ సంవత్సరం లెగో ప్లేగ్రౌండ్లో ఎన్నో ఆహ్లాదకరమైన విషయాలు ఉన్నాయి. ఫ్రెండ్స్ జోన్తో స్పేస్ సిటీ.. పిల్లలు సరికొత్త స్పేస్ బేస్ రూపొందించడానికి అవకాశం పొందుతారు. సూపర్ హీరో స్క్వాడ్ జోన్.. పిల్లలు తమ స్పేస్ బేస్ను చెడు శక్తుల నుంచి రక్షించుకోవడానికి, ఇష్టమైన నిన్జాస్, హ్యారీ పోటర్, స్టార్ వార్స్, మార్వెల్, డీసీ నుంచి సూపర్ హీరో స్పేస్షిప్లు, యాక్షన్ మెచ్లు మరిన్నింటితో నిండిన సూపర్ హీరో స్క్వాడ్ను నిర్మించే అవకాశాన్ని పొందుతారు. ఎక్స్ప్లోరర్స్ జోన్.. పిల్లలు తమకు ఇష్టమైన స్పేస్ ఎక్స్ప్లోరేషన్ వెహికల్స్ స్క్వాడ్ను నిర్మించవచ్చు. ఇక లెగో గుడ్డీస్.. పిల్లలందరూ వెళ్లేటప్పుడు

## ప్రారంభమైన హైదరాబాద్ జ్యువెలరీ పెరల్ జెమ్ ఫెయిర్ 2024

హైదరాబాద్, మేజర్ న్యూస్; ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న హైదరాబాద్ జ్యువెలరీ పెరల్ జెమ్ ఫెయిర్ (హెచ్ జెఎఫ్) యొక్క 16వ ఎడిషన్ నేడు హాల్ 4, హైటెక్స్ హైదరాబాద్లో ప్రారంభమైనది. హెచ్ జెఎఫ్2024 ను ఒక ప్రీమియర్ ఈవెంట్గా ఇన్ఫార్మా మార్కెట్స్, ఇండియా నిర్వహిస్తుంది. 2030 నాటికి రత్నాలు, ఆభరణాల ఎగుమతులను యుఎస్ 75 బిలియన్ డాలర్ల కు (రూ.6.2 లక్షల కోట్లు) పెంచాలనే భారతదేశం యొక్క ప్రతిష్టాత్మక లక్ష్యానికి ఇది మద్దతు ఇస్తుంది. ఈ ప్రతిష్టాత్మకమైన కార్యక్రమ ప్రారంభోత్సవం జె పరిమళ హనా నూతన్, ఐపీఎస్ , జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ అడ్మినిస్ట్రేషన్, హైదరాబాద్ (టిబిసి ); మహేందర్ తాయల్, హెచ్ జె ఎంఏ అధ్యక్షుడు; కైలాష్ చరణ్ జీ, జంట నగరాల జ్యువెలర్ అసోసియేషన్ అధ్యక్షుడు; జగదీష్ పర్షద్ వర్మ, తెలంగాణ బులియన్, జెమ్ జ్యువెలరీ ఫెడరేషన్ ప్రెసిడెంట్; ముఖేష్ అగర్వాల్, ఎగ్జిబిషన్ కన్వీనర్, హెచ్ జె ఎంఏ; పరస్మల్ రాంకా, తెలంగాణ పాన్ బ్రోకర్ జ్యువెలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు; అశోక్ షెర్మల్ జైన్, అధ్యక్షుడు, పాట్ మార్కెట్ జ్యువెలర్స్ అసోసియేషన్; సచిన్ జైన్, రీజినల్ సీఈఓ వరల్డ్ గోల్డ్ కౌన్సిల్, ఇండియా; సుమేష్ వధేరా, మేనేజింగ్ డైరెక్టర్, ఏఓజె ; రాజేంద్ర జైన్, మేనేజింగ్



డైరెక్టర్, ఎస్ వి ఏ ఆర్ గ్రూప్; యోగేష్ ముద్రాస్, మేనేజింగ్ డైరెక్టర్, ఇన్ఫార్మా మార్కెట్స్ ఇండియా; పల్లవి మెహ్రా, సీనియర్ గ్రూప్ డైరెక్టర్, ఇన్ఫార్మా మార్కెట్స్ ఇన్ ఇండియా, పంకజ్ షెండే, గ్రూప్ డైరెక్టర్, ఇన్ఫార్మా మార్కెట్స్ ఇండియా. సమక్షంలో ఘనంగా జరిగింది. భారతదేశంలోని ఇన్ఫార్మా మార్కెట్స్ మేనేజింగ్ డైరెక్టర్ యోగేష్ ముద్రాస్ మాట్లాడుతూ మన సాంస్కృతిక వారసత్వంలో లోతుగా పాతుకుపోయినది రత్నాలు మరియు ఆభరణాల పరిశ్రమ. ఇది వినియోగం మరియు ఎగుమతి రెండింటిలోనూ కీలక పాత్ర పోషిస్తుంది. హైదరాబాద్ జ్యువెలరీ పెరల్ జెమ్ ఫెయిర్ వంటి ఈవెంట్లు ఈ రంగంలో భారతదేశం యొక్క నైపుణ్యాన్ని వెల్లడి చేస్తూనే ఉన్నాయి.. అని అన్నారు

## ఎన్డీఏ కూటమి విజయం దేశానికి గొప్ప మలుపు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, కిందికుంట వాకర్స్ అసోసియేషన్ సీతారాం కొండపల్లి మాస్టర్ ఆధ్వర్యంలో దేశంలో ఎన్ డి ఏ కూటమి రావడం ఇరు రాష్ట్రాలకు శుభ పరిణామం అని తెలియజేసినారు. ఈ సందర్భంగా వారు కలిసి కేక్ కట్ చేసి స్వీట్స్ పంచుకొని సంబరాలు చేసుకున్నారు. అనంతరం బిజెపి జిల్లా అధికార ప్రతినిధి సీతారామరాజు మాట్లాడుతూ మళ్లీ ప్రధాని మోడీ గారి నాయకత్వంలో దేశం అద్భుతంగా ముందుకు వెళుతుందని అన్నారు. శాంతిభద్రతలతోటి సుభిక్షంగా దేశం ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాజపా నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన పార్టీ నాయకులు ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## చామల కిరణ్ రెడ్డికి అభినందనల వెల్లువ



కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్ :కర్మన్ ఘాట్ హనుమాన్ టెంపుల్ మాజీ ధర్మకర్త బసిగూడెం జంగారెడ్డి ఆధ్వర్యంలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి పార్లమెంట్ సభ్యునిగా ఎన్నికైన శుభ సం దర్భంగా గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాతంగి యాదగిరి , జంగయ్య గౌడ్, గోపాల్ ముదిరాజ్ ,సోమనాథ్ రెడ్డి మొదలగు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## 'చిత్రాడ' కవితకు పురస్కారం



ముషీరాబాద్,మేజర్న్యూస్ ః చిత్రాడ కిషోర్కుమార్(విజయవాడ)రాసిన 'మహాప్రస్థానానికి మరో మహదారి'కవిత్వం వాసా ఫౌండేషన్ నిర్వహించిన కవితల పోటీలో ప్రత్యేక బహుమతిని గెలుచుకుంది. తెలంగాణప్రభుత్వ పూర్వ సలహా దారు ,రిటైర్ట్ ఐఏఎస్ డా.కేవీ రమణాచారి చేతులమీదుగా చిత్రాడ నగదు పుర స్కారాన్ని అందుకున్నారు. 'చిత్రాడ'ను డా.కేవీ అభినందించారు. డా.వాసా ప్ర కాశ్ ,కే.మీనాక్షి ఈ పోటీలను డా.వాసా ప్రభావతి శాస్త్రి జయంతిని పురస్కరిం చు కుని నిర్వహించారు. బహుమతులను త్యాగరాయగానసభలో ప్రదానం చేసారు.



కేవీ రమణారావుకు అరుదైన గౌరవం ః భారత్ ఆర్ట్స్ ,ఏబీసీ ఫౌండేషన్ అధినేత కేవీ రమణారావుసార్క్ జర్నలిస్టు ఫోరంలో పాల్గొన్నారు. నేపాల్డిప్యూటి ప్రైమినిస్టర్ నారాయణ్ ఖాజీ, నేపాల్ మాజీ అధ్యక్షురాలు బిద్యాదేవి భండారిలతో కలసి ఒకే వేదికను కేవీ రమణారావు , నసీరుద్దీన్, యుసుఫుద్దీన్లు పంచుకున్నారు. కేవీరమణారావును అతిథులు అభినందించారు. –ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్న్యూస్

## 9న 'సుస్వరసుగుణ కళాభారతి'



ముషీరాబాద్,మేజర్న్యూస్ ః సుస్వర సుగుణకళాభారతి వ్యవస్థాపకులు డా.రవిమన్యు ఆధ్వర్యంలో లవకుశ సినిమా స్వర్ణోత్సవం నిర్వహిస్తున్నారు. ఈ వేడుక త్యాగరాయగానసభలో ఈనెల 9న మధ్యాహ్నం 1గం.–రాత్రి 9గం.వరకు ఈ సంబరాలు జరుగుతాయి.గాంధీనగర్ కార్పొరేటర్ ఏ.పావనీ–వినయ్కుమార్ దంపతులను,అఖిల రాజేష్ దంపతులను, రంగనాథ్,స్వామి రెడ్డిలను ఈ కార్యక్ర మంలో సత్కరించనున్నారు ఈ సందర్భంగా సినీసంగీత విభావరి ఉంటుంది

## హెచ్ 1 బి వీసాల పేరిట రూ 78 లక్షలకు టోకరా

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : వీసాల పేరిట అమాయకుల నుండి డబ్బులు వసూలు చేసి తప్పించుకు తిరుగుతున్న ' అనగా కెరియర్ సొల్యూషన్ ' సంస్థ ప్రతినిధులను గురువారం అరెస్టు చేసినట్టుగా నారాయణగూడ ఎస్సై షఫీ తెలిపారు. వివరాల్లోకెళ్తే.... గత నెల మే 22న శేరి లింగంపల్లి కి చెందిన సిహెచ్ సురేష్ తన భార్య హరిత హెచ్ 1 బి వీసా కోసం ఫేస్బుక్ ద్వారా హిమాయత్ నగర్ లోని అనగా కెరియర్ సొల్యూషన్ ను సంప్రదించారని తెలిపారు. ఈ విషయంపై సంస్థ చైర్మన్ శిల్పా దేశ్పాండే, ఎండి ప్రశాంత్ శర్మ తన భార్యకు హెచ్1 వీసాను తెప్పిస్తామని చెప్పి ఆమె వద్ద నుంచి రూ.7 లక్షలు వసూలు చేశారన్నారు. అనంతరం రోజులు గడుస్తున్న వీసా ఇవ్వకపోవడంతో తమ డబ్బులను రిఫండ్ చేయాలని వారిని కోరార న్నారు. రిఫండ్ చేసేందుకు ఒప్పుకున్న సంస్థ ప్రతినిధులు వారిని రోజుల తరబడి తిప్పుతూ... చివరకు ఫోన్లను స్విచాఫ్ చేసుకున్నారని తెలిపారు. జరిగిన మోసంపై వారు స్టేషన్ ను ఆశ్రయించగా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని తెలిపారు. అనంతరం ఈస్ట్ జోన్ ఏసిపి శంకర్, ఇన్స్పెక్టర్ యు చంద్రశేఖర్ల సూచన మేరకు తాము రంగంలోకి దిగి జూన్ 6న ఇరువురిని అల్కాపురి లోని తమ అపార్ట్మెంట్లో అరెస్టు చేశామని తెలిపారు. ఈ మోసంపై వారిరువురిని లోతుగా విచారించగా, వీసాల పేరిట అనేక మందిని మోసం చేసి దాదాపుగా రూ. 78 లక్షలు కొట్టేసినట్టు తెలిసిందని అన్నారు. కేసును త్వరగా ఛేదించిన ఎస్సై షఫీ ఇతర పోలీస్ సిబ్బందిని ఏసిపి శంకర్ అభినందించినట్లు తెలిపారు.



కాప్రా, మేజర్ న్యూస్..శ్రీరంగగిరిపై రంగనాథస్వామి నవమ వార్షిక బ్రహ్మోత్సవాలలో రెండవ రోజు ఉదయం సుప్రభాత సేవతో నేటి ఉత్సవ కార్యక్రమం మొదలైంది.ఉదయం ప్రభాత ఆరాధన అనంతరం తిరుప్పావై, ప్రాబోదకి ఆరగింపు చేశారు ధ్వజారోహణం కార్యక్రమానికి ఉప్పల్ శాసన సభ్యులు బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్లు.జె.ప్రభుదాస్ .దేవేందర్ రెడ్డి స్వామివారి సేవా కైంకర్యంలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి, గంధం నాగేశ్వర్ రావు ,ఆకుల మహేందర్, జంపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బంగారయ్యశర్మకు సత్కారం



ముషీరాబాద్/రవీంద్రభారతి, మేజర్న్యూస్ ః సిద్దేంద్ర ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపకు రాలు కళాప్రవంతి డా.దేవసేన ఆధ్వర్యంలో 42వ వార్షికోత్సవ వేడుకలు పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఆధ్యాత్మికవేత్త వశర్లపాటి శ్రీనివాస బంగారయ్య శర్మను ఘనంగా సత్కరించారు.రేణుక ప్రభాకర్ శిష్యబృందం చే కూచిపూడి నృత్యోత్సవం జరిగింది. డా.ఈదా శ్యామ్యూల్రెడ్డి,శ్రీకాంత్రెడ్డిలు అతిథులుగా పాల్గొన్నారు.

# ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డిని కలిసి వెంకిర్యాల ఎంపీటీసీ



బీబీనగర్,మేజర్,న్యూస్ః భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా శుక్రవారం మండలంలోని వెంకిర్యాల గ్రామ ఎంపీటీసీ గండు వసంతబస్వయ్య యాదవ్ హైదరాబాద్‌లోని నూతన ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానం చేసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మి శ్రీనివాస్ ఎలక్ట్రానిక్ షాపును ప్రారంభించిన ఎమ్మెల్యే



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని లక్ష్మీ శ్రీనివాస్ ఎలక్ట్రానిక్ షాపును ఎమ్మెల్యే మందుల సామెల్ శుక్రవారం ప్రారంభించినారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓరుగంటి సత్యనారాయణ, పట్టణ అధ్యక్షుడు రాంబాబు తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఆండాళ్ అమ్మవారి ఊంజల్ సేవా ఉత్సవం

యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : ప్రముఖ పుణ్యక్షేత్రంలో యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం శుక్రవారం ఆలయంలో నిత్య పూజలతో పాటు సంప్రదాయ పర్వాలు నిర్వహించారు. గర్భాలయంలో స్వయంభులకు ఆస్థాన పరంగా పూజించిన తదుపరి సాయంత్రం వేళ ఆండాళ్ అమ్మవారి ప్రత్యేక అలంకరణలతో తీర్చిదిద్ది ఉంజల్ సేవా ఉత్సవాన్ని చేపట్టారు. ముత్యాల పల్లకి పై అలంకృత అయిన అమ్మవారిని ఆరాధిస్తూ పూజారులు హారతి నివేదించారు. ఆస్థాన విద్వాంసులు సన్నాయి రాగాలు డోలు వాయిద్యాలు మేళతాళాలతో సంకీర్తనలు పలికించి అమ్మవారికి నివేదన సమర్పించారు. ప్రధాన ఆలయంలో శుక్రవారం పురస్కరించుకొని ఆండాళ్ అమ్మవారి ఉంజల్ సేవ మహోత్సవం ఆలయ అర్చకులు నిర్వహించారు. శుక్రవారం వివిధ కైంకర్యాల్లో వచ్చిన ఆదాయం 32,70,834.



# శ్రీ సాయి సన్నిధి సప్త దశమ వార్షికోత్సవాలు ప్రారంభం

## వేద బ్రాహ్మలచే ప్రత్యేక పూజలు.. ఘనంగా సహస్రమోదక లక్ష్మీగణపతి నవగ్రహ హోమము

## సాయినామ స్మరణతో మారుమోగిన సాయి సన్నిధి





చింతపల్లి, మేజర్‌న్యూస్ : శ్రీ సాయి సన్నిధి చింతపల్లిలో 17వ వార్షికోత్సవాలు ప్రారంభమయ్యాయి. శుక్రవారం మొదటి రోజు వేద బ్రాహ్మణులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొదటి రోజు ఉదయం షోడశ భుజ వినాయక గౌరీ పూజ, దేవ పుణ్య హావాచనం, ధ్వజారాహనము, గోపూజ, అఖండ దీపస్థాపన, దీక్ష కంకణ ధారణ, బుత్విక్వరణం, పంచగవ్య ప్రాసన, మండపారాధనలు, యాగశాల ప్రవేశము, అగ్ని ప్రతిష్ట, సహస్ర మోదక లక్ష్మీ గణపతి నవగ్రహ హెూమం, పూర్ణాహుతి తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో ఆలయ ట్రస్టు సభ్యులు ఊరే కృష్ణయ్య, కొమిటిశెట్టి వెంకటయ్య, కుంభం పుల్లారెడ్డి, తడకమల శ్రీనివాస్ దంపతులు, వేద బ్రాహ్మణులు, పురోహితులు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు, భక్తులు తదితరులు ఉన్నారు. వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు, నారాయణ సేవ పేరున మహన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ట్రస్టు సభ్యులు మాట్లాడుతూ ప్రతినిత్యము ఉదయం అల్పాహారము, మధ్యాహ్నం నారాయణసేవ పేరున మహా న్నదానం, రాత్రి 8 గంటలకు అల్పాహారం ఏర్పాటు ఉంటుందని తెలిపారు. సమయానుకూలంగా ఆలయ సంకీర్తన విద్వాంసులు శ్రీ నందమాచారి, శేఖర్, గోవిందు గిరి గురుస్వామిచే భక్తి సంగీత సేవ ఉంటుందని తెలిపారు.

# మిషన్ భగీరథపై అధికారుల ఇంటింటి సర్వే..!

పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల అవసరాల మేరకు తాగునీటిని అందించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు తయారు చేస్తుందని అందుకొరకు మిషన్ భగీరథపై అధికారుల ఇంటింటి సర్వే నిర్వహించనున్నారని ఎంపీడీవో జంజనాల వెంకటేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లో అందిస్తున్న మిషన్ భగీరథ ద్వారా తాగునీరు అందుతుందా అందితే వచ్చే నీరు సరిపోతుందా అనే విషయాలు తెలుసుకునేందుకు గ్రామపంచాయతీ కార్యదర్శి నేతృత్వంలో సిబ్బంది ప్రభుత్వ సూచనల మేరకు అధికారులు సర్వే చేపట్టనున్నట్లు, విస్తీర్ణం పెద్దగా ఉండే గ్రామాల్లో సర్వే చేసేందుకు అంగన్వాడి, ఆశా కార్యకర్తల, గ్రామపంచాయతీ సిబ్బంది సహకారం తీసుకునే అవకాశం ఉందని, పది రోజుల్లో సర్వే పూర్తి చేసి వివరాలను ప్రత్యేకంగా రూపొందించిన యాప్‌లో పొందుపరచాలని ఆయన తెలిపారు. గ్రామాల్లో ప్రతి ఇంటికి వెళ్లి సర్వే చేపట్టాలని వివరాలు పక్కాగా ఉండాలని



తెలిపారు. సమగ్ర వివరాలను ప్రభుత్వానికి సమర్పించాలని ఇందులో ఎలాంటి పొరపాటు ఉండొద్దని పది రోజుల్లో పూర్తయ్యేలా ప్రణాళికలు తయారు చేసుకోవాలని ఆయన తెలిపారు. మండలంలో 29 గ్రామ పంచాయతీలలో ఆవాస గ్రామాలలో సర్వే చేపట్టాలని, గత సర్కారు గ్రామాల్లో మిషన్ భగీరథ పథకం కింద ట్యాంకులు నిర్మించి, మనిషికి కనీసం 100 లీటర్ల నీటిని అందించేందుకు ప్రణాళికలు చేసిందని, చివరి వరకు నీరు అందుతుందా లేదా అనే విషయమై నేటి ప్రభుత్వం సర్వే చేయాలని నిర్ణయించిందన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి కులాయి ఉందా? ఎన్ని రోజులకు ఒకసారి నీరు వస్తుంది? మనిషికి సరిపడా మిషన్ భగీరథ నీరు సరపర అవుతున్నాయా? స్వచ్ఛమైన నీళ్లు వస్తున్నాయా? తదితర విషయాలు సర్వేలో తెలుసుకోనున్నట్లు తెలిపారు. ప్రతి మనిషికి 40 లీటర్ల నీటిని అందించడం సర్కార్ బాధ్యత కావడంతో సర్వే చేయడం ద్వారా క్షేత్రస్థాయి పరిస్థితులు పక్కాగా తెలుస్తాయని ప్రభుత్వం భావిస్తుందని ఆయన పేర్కొన్నారు.

## జమస్తాన్‌పల్లిలో ఘనంగా

# శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవం

## - స్వామివారి కళ్యాణానికి అధిక సంఖ్యలో తరలివచ్చిన గ్రామస్తులు



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని జమస్తాన్‌పల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణం వేద పండితుల మంత్రోత్సవాల నడుమ గ్రామస్తులు, పెద్దలు కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి గ్రామస్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి కళ్యాణ మహోత్సవాన్ని తిలకించినారు. భక్తులు స్వామి అమ్మవార్లకు వడి బియ్యం పోసి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం నిర్వహించిన అన్నదానం కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ పంతంగి పద్మ స్వామి గౌడ్, గ్రామస్తులు జాజుల స్వామి గౌడ్, ముంత యాదగిరి, ముంత అంజయ్య, జాజుల శంకర్, పగిళ్ల సైదులు, ముంత మారేష్, ముంత శ్రీనివాసులు, హేమంత్, పంతంగి వెంకన్న, ప్రసాద్, రవి తదితరులు పాల్గొన్నారు.